# శ్రమలు, హింసలు సంభవించినప్పుడు పౌలువలె ఎదుర్కోవాలి.

పిల్లలకు బోధించేవారు P3b ని అధ్యయనంచేయాలి.



"మనుష్యరీతిగా, నేను ఎఫెసులో మృగములతో పోరాడినయెడల నాకు లాభమేమి? మృతులు లేపబడనియెడల – రేపు చనిపోదుము గనుక తిందము త్రాగుదము.!" *1 కొరంథి 15:32*

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, అన్యాయమైనశ్రమలను, హింసలను ఎదుర్కోవడానికి నీవు పౌలుకిచ్చిన బలాన్ని, ధైర్యాన్ని, జ్ఞానాన్ని, సహనాన్ని మరియు కృపను మాకు కూడ ఇవ్వు".

**1. శ్రమలనెదుర్కోవడానికి నీ హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకో :**

**గమనిక :** ప్రతిఒక్కరు తమ జీవిత కాలంలో ఏదోఒక సమయంలో తమ కిష్టంలేని పరిస్థితులను ఎదుర్కొంటారు. అయితే శ్రమలు అనేక రకాలు. కొన్నిసార్లు మనం ఏ తప్పుచేయకపోయినా **కష్టాలననుభవిస్తాం.** కొన్నిసార్లు మనం చేసిన తప్పుకు **శిక్షననుభవిస్తాం.** కొన్నిసార్లు **సాతాను యొక్క దాడిని**, మరికొన్నిసార్లు మన మతం అంటే ఇష్టంలేనివారు పెట్టే **హింసను అనుభవిస్తాం.**

ఏ దేశంలోనైనా మతపరమైన హింస చట్టవిరుద్ధమైనదే. అయినా అది ఉంటూనే ఉంటుంది. మనం అన్యాయంగా శ్రమనొందినప్పుడు, యేసుకు నమ్మకంగా నిలబడడానికి కృపనివ్వమనీ, మనలను హింసించే వారిని క్షమించమనీ దేవునికి మొఱ్ఱపెట్టాలి, చట్టాన్ని అర్థం చేసుకోగల విశ్వాసులు ఏ మతం ద్వారా హింస చెలరేగినా దానిని నిరసిస్తూ శాంతియుతమైన చర్యలను చేపట్టి, సామాజిక మార్పుకు కృషిచేయాలి.

**మార్కు 8:27–38** వరకు చదివి, యేసును గూర్చి మరియు ఆయన అనుభవించిన శ్రమలను గూర్చి ప్రాముఖ్యమైన సత్యాలు నేర్చుకోండి.

- యేసు నిజంగా ఎవరో కనుక్కోండి (27–30 వచనాలు చూడండి)
- యేసు ఈ లోకానికి ఎందుకు వచ్చాడో చూడండి (31–33 వచనాలు)
- తనను వెంబడించేవారు, అంటే తన బిడ్డలు ఏమి చేయాలని యేసు కోరుతున్నాడో కనుగొనండి (34–38 వచనాలు)

**అపొ.కా. 8:3** లో సౌలు క్రీస్తును కలుసుకోకముందు ఏం చేశాడో, విశ్వాసుల పట్ల ఏ విధంగా ప్రవర్తించాడో చూడండి.

**అపొ.కా.9:1–31**లో విశ్వాసులను వేటాడి హింసించడానికి బదులుగా తనను సేవించేలా సౌలును దేవుడెలా మార్చాడో చూడండి.

- యేసు జీవించి ఉన్నాడనీ, సమస్తం ఆయన స్వాధీనంలో ఉందని సౌలు మొట్టమొదట ఎలా గ్రహించాడు? (1–8 వ)
- సౌలు విషయంలో దేవుని ఉద్దేశమేమిటి? (15వచనం)
- సౌలుకేమి జరుగుతుందని దేవుడు చెప్పాడు. (16 వచనం)
- యేసుపట్ల సౌలు మొదట ఏ విధంగా ప్రతిస్పందించాడు? (17–19 వచనాలు)
- సౌలు ఎక్కడ బోధించాడు? అతడు బోధించిన మొదటి రెండు ప్రదేశాలలో అతడేమి ఎదుర్కొన్నాడు? (20–30 వచనాలు)

**అపొ.కా. 13:49–14:23**లో పౌలుగా మార్చబడిన సౌలు సువార్త సేవచేస్తూ ఏ విధంగా శ్రమనొందాడో చూడండి.

- ప్రజలు మనలను తిరస్కరించినప్పుడు వారి మధ్య మన కాలిదుమ్ము దులిపివేయాలని యేసు చెప్పాడు. (మత్తయి 10:14) అంతియొకయ నుండి వెళ్ళేటప్పుడు పౌలు మరియు బర్నబాలు ఈ పనిని ఎందుకు చేశారు? (అపొ.కా. 13:50–51).
- దేవుని రాజ్యంలో ప్రవేశించాలంటే ఆయన శిష్యులు ఏ పరిస్థితుల గుండా వెళ్ళాలి? (అపొ.కా. 14:22)
- ఈకొనియ నుండి అపోస్తలులు ఎందుకు పారిపోయారు? (అపొ.కా. 14:1–6)
- పౌలును రాళ్లతో కొట్టిన ప్రజలు అతన్ని లుస్త్ర నుండి ఎందుకు బయటకు ఈడ్చారు? (అపొ.కా. 14:7–20)

**2 కొరింథీ 11:23–33**లో పౌలు ఎన్ని విధాలుగా శ్రమలననుభవించాడో చూడండి.

**2 తిమోతి 3:10–12**లో శ్రమలననుభవించడానికి ఎవరు సిద్ధంగా ఉండాలో తెలుసుకోండి.

**అపొ.కా. 16:16–34**లో పౌలు సీలలను ఫిలిప్పీయులు ఎందుకు అవమానించారో చూడండి.

**అపొ.కా. 17:12**లో చిత్రహింసలు, శ్రమలు సంభవిస్తున్నప్పుడు సాధారణంగా జరిగే దానికి ఉదాహరణ చూడండి.

**1 థెస్స. 1:6–7**లో థెస్సలోనిక వారు పౌలును మరియు యేసును ఏ విధంగా అనుకరించారో చూడండి.

**1 థెస్స. 2:14–16**లో యూదయలోని సంఘాలను థెస్సలోనిక సంఘంవారు ఏ విధంగా అనుకరించారో చూడండి.

**1 థెస్స. 3:2–4**లో శ్రమలు మరియు చిత్రహింసలననుభవించడం గూర్చి క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వారికి మనమేం చెప్పాలో చూడండి.

**రోమా. 8:16–17**లో మనం యేసు శ్రమలలో పాలుపుచ్చుకొంటే ఆయనతో దేనిలో భాగం పొందుతామో చూడండి.

**రోమా 8:28**లో ఇతరులు మనతో సరిగ్గా ప్రవర్తించనప్పుడు మనహృదయాలలో మనం శాంతిని ఎలా కలిగి ఉండగలమో చూడండి.

**రోమా 8:33–39**లో యేసు ప్రేమను బట్టి మనం ఏఏ విషయాలపై విజయం సాధించగలమో చూడండి.

**మత్తయి 5:10–12**లో మనం శ్రమలను, హింసను భరించినప్పుడు మనకు ఎటువంటి బహుమానం దొరకుతుందో చూడండి.

**యోహాను 15:18–19**లో క్రీస్తునందు విశ్వాసముంచిన వారిని ఈ లోకం ఎందుకు ద్వేషిస్తుందో చూడండి.

**2. మీ జతపని వారితో కలసి వారమంతటి కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

- శ్రమలు, హింసలు కలుగుతాయని ముందే ఎరిగి, జ్ఞానయుక్తంగా దాని పట్ల ప్రవర్తించేందుకు దేవునిశక్తి నిమ్మని అందరు కలసి ప్రార్థించండి.
- శ్రమలను హింసను అనుభవించిన లేదా అనుభవిస్తున్న వారిని దర్శించి వారికి దేవుని వాగ్దానాలను గూర్చిన నిశ్చయత కలిగించండి.
- మీ సంఘంలోని వారు శ్రమలకు భయపడి ఏదైనా ప్రాముఖ్యమైన పనిని నిర్లక్ష్యం చేస్తున్నట్టయితే నడిపింపు కొరకు ప్రార్థించండి. శ్రమలు చిత్రహింసలు పొందే పని పౌలు ఏం చేశాడో చూడండి. (యేసును వెంబడించడం, ఆయన వాక్యాన్ని బోధించడం, స్వస్థపర్చడం, దయ్యాలను వెళ్ళగొట్టడం, పరిశుద్ధంగా జీవించడం మొదలైనవి).
- అంతర్జాతీయంగా జరుగుతున్న చిత్రహింసలు, శ్రమలు మొదలైన వాటిని గూర్చిన వివరాలను అందించే సమాచార సంస్థలను సంప్రదించండి.
- శ్రమలను ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించి ఒక అంగీకారానికి రండి.

**3. మీ జత పనివారితో కలసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించుకొండి.**

మీ సంఘస్థుల ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు సరిపోయే కార్యక్రమాలను **ఎన్నుకోండి.**

మార్కు 8:34–38 ఆధారంగా యేసు శ్రమానుభవాన్ని గూర్చిన సత్యాన్ని **వివరించండి.**

పౌలు అనుభవించిన శ్రమలను గూర్చిన సత్యాన్ని వివరించండి. పౌలు అనుభవించిన శ్రమలను గూర్చి చదవండి లేదా కథలా చెప్పండి లేదా కొన్ని ముఖ్యమైన సంఘటనలను నాటికగా ప్రదర్శించండి.

మన శ్రమలను గూర్చిన సత్యాన్ని **వివరించండి.**

- పైన పేర్కొనబడిన వాక్యభాగాలను వివరిస్తున్నప్పుడు ఏవైనా ప్రశ్నలు తలెత్తితే వాటిని చర్చించండి.
- దేవుడు తన మహాకృపను బట్టి కొన్ని సమయాలలో తన ప్రజలకు ప్రశాంతకరమైన కాలాన్ని ఎలా దయచేస్తాడో వివరించండి. కొన్నిసార్లు మనలను హింసించే వారిని ఆయన రక్షించవచ్చు (అ.కా. 9:1–31) లేదా ప్రభుత్వాధికారుల కొరకు మనం చేసిన ప్రార్థనలను విని ఆయన పరిస్థితులను మార్చవచ్చు (1 తిమో. 2:1–2).

**పిల్లలు** తాము సిద్ధపర్చుకొన్న నాటికను పెద్దల ముందు ప్రదర్శించాలి. లేదా ప్రశ్నలను సిద్ధపర్చుకొంటే పెద్దవారిని అడిగాలి.

ఇటీవలి కాలంలో తాము అనుభవించిన శ్రమలను గూర్చి **విశ్వాసులను** సాక్షమివ్వమనండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి, మార్కు 10:32–44లోని కథను చదవండి లేదా చెప్పండి. తాను మరియు మనం తాగవల్సిన “మరణమనే” గిన్నెను గూర్చి యేసు చెప్పిన విషయాలను వివరించండి. పాపం విషయంలో మనలను మనం మృతులనుగా ఎంచుకోవడానికి మరియు క్రీస్తు మరణ పునరుత్థానాలలో ఏకం కావడంవల్ల ఆత్మీయంగా క్రీస్తుతో ఐక్యం కావడానికి ప్రభు రాత్రి భోజనం మనకు సహాయం చేస్తుందని వివరించాలి.

ఇద్దరు ముగ్గురు కలసి గుంపుగా ఏర్పడి ప్రార్థించండి. శ్రమల విషయంలో ఏ విధంగా మెలగాలో ప్రణాళిక తయారు చేసుకోండి. ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

**కంఠత వాక్యం** 2 తిమోతి 3:12.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net